
కథ

# రసైక జీవులు

-ఏ.వి. సూర్యనారాయణ





ప్రఖ్యాత గాయకుడు జగదీష్ గారికి నేడే ఘన సన్మానం, అందరూ ఆహ్వానితులే అంటూ మైక్‌లోంచి వినిపిస్తున్న ప్రకటనను విన్న నిఖిల నిర్లిప్తంగా నవ్వుకుంది. అధికారులతో మీటింగ్ వున్నందున ఇక ఈ విషయాన్ని పక్కకు తోసి సమావేశ హాల్‌లోకి ప్రవేశించింది కలెక్టర్ నిఖిల. సమావేశం మధ్యలో పి.ఎ. వచ్చి ''మేడమ్! జగదీష్ గారట మీతో మాట్లాడాలంటున్నారు'' అని చెప్పాడు. ''నేను అర్జంట్ మీటింగ్‌లో వున్నాను ఎవరొచ్చినా, ఫోనొచ్చినా అదే విషయం చెప్పు'' అంటూ ఆదేశాలు జారీ చేసింది. మరో గంట తర్వాత సమావేశం ముగియడంతో నిఖిల ఇంటికెళ్లిపోయింది.

భోజనం చేసి ఓ కునుకు తీద్దామని మంచంపై వాలింది. ఎంత సేపటికి నిద్ర రాలేదు కానీ ఆలోచనలు గతంలోకి తొంగి చూసాయి.

OOO

గోదావరి జిల్లాలోని మారుమూల పల్లెలో సంపన్నుల ఇంట జన్మించిన నిఖిలకి చదువుల తల్లి పరిపూర్ణ కటాక్ష వీక్షణాలు పుష్కలంగా



లభించాయి. పున్న ఊరిలో చదువు పూర్తి కావడంతో మెడిసిన్ చదువు కోసం వరంగల్ చేరుకుంది. నిఖిల వరంగల్ వెళ్ళడం ఇంట్లో ఎవరికీ ఇష్టం లేదు. అయినా నిఖిల బలవంతంపై అందరినీ ఒప్పించి వరంగల్ కాలేజీలో చేరింది. చదువుపై శ్రద్ధ చూపుతూ మిగతా విషయాలను పట్టించుకోక పోవడంతో కాలేజీలో అందరూ 'పుస్తకాల పురుగు' అంటూ గేలి చేసినా లెక్క చేయలేదు. ఒకసారి తన ఫ్రెండ్స్ బలవంతంపై ఒక మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి వెళ్ళింది. అక్కడ గాయకుడు జగదీష్ గాన మాధుర్యానికి పరవశురాలై ఎలాగైనా జగదీష్‌తో స్నేహం పెంచుకోవాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ ఆలోచనలతో చదువు పై శ్రద్ధ తగ్గింది. జగదీష్‌పై అభిమానంతో సంగీతంపై మక్కువను పెంచుకుంది.

## 'మీనాక్షి' వేరుకుంపటి



మీనాక్షి శేషాద్రి పెళ్ళయ్యాక అమెరికాలోనేవుంది. కానీ ఈ మధ్య మళ్ళీ ముంబైలో కాపురం పెట్టింది (ఒంటరిగా!). కారణం ఎన్నారై మొగుడితో వేగలేక 'ఫీ'కొట్టి (దీన్నే ఆంగ్లంలో డైవర్స్ అందురు) వచ్చేసింది. జస్ట్ ఒకళ్ళతో ఒకళ్ళు ఎడ్జస్ట్ కాలేకపోవడమే కారణం(ట) అయినా సిన్మా వాళ్ళు పెళ్ళి చేసుకుని సుఖంగా ఉండగల్రా మీ చోద్యం కానీ - అంటున్నారు బాలీవుడ్‌లో తలపండిన వారంతా!

ఒకసారి అనుకోకుండా జగదీష్‌ను కలుసుకోవాల్సిన అవసరం వచ్చింది. తమ ఊరిలో తాత ముత్తాల కాలం నుండి వంశపారంపర్యంగా వస్తున్న ఒక దేవాలయ ధర్మకర్త పదవి ఈసారి తన అన్న మనీష్‌కు దక్కడంతో ఈసారి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా చేయాలని నిశ్చయించి, చెల్లెలుకు ఆ విషయం తెలుపుతూ ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరాన్ని అందుకున్న నిఖిల తమ ఊరిలో జగదీష్ మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి ఆ పరిచయంతో జగదీష్‌కు దగ్గర కావాలని అనుకుంది. ఒక రోజు మ్యూజికల్‌నైట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయమని అందుకు తాను వరంగల్ నుంచి ట్రూప్‌ను తీసుకువస్తానని అన్నకు బదులు రాసింది. ఇప్పుడు ఇక జగదీష్‌ని కలుసుకుని ఒప్పించాలి. అన్నకి మాట అయితే ఇచ్చింది కానీ అతన్ని ఒప్పించగలనా? లేదా? అన్న సందేహం నిఖిలను పట్టి పీడించసాగింది. జగదీష్ ఆ పల్లెటూరికి రావడానికి అంగీకరిస్తాడా లేదా? ఇంత వరకెప్పుడు అతణ్ణి చూడడం మినహా, పలకరింపు పరిచయం కూడా లేదు అని మనసులో మధన పడసాగింది.

చివరకు ధైర్యం చేసి ఆ సాయంత్రమే స్నేహితురాలిని తీసుకుని నిఖిల యూనివర్సిటీ హాస్టల్‌కు చేరుకుంది. జగదీష్ కోసం ఆడపిల్లలు రావడం మామూలే అయినా ఇంత అందమైన ఆడపిల్ల రావడం హాస్టల్‌లోని విద్యార్థులకు ఆశ్చర్యం కలిగించింది. ఈ విషయాన్ని క్షణాలపై జగదీష్‌కు చేరవేశారు.

ఎన్నడూ చూడని అపురూప సౌందర్య రాశి తన కోసం వచ్చిందని తెలియగానే జగదీష్ కొంచెం గర్వంగా ఫీలయ్యాడు. అయినా అది పైకి కనబడనీయకుండా బయటకు వచ్చాడు. ఏదో ఆలోచిస్తున్న నిఖిల జగదీష్ రాకను గమనించలేదు. స్నేహితురాలు గట్టిగా గిల్లడంతో ఈ లోకంలోకి వచ్చి, పలకరింపుగా నవ్వింది.

అతన్ని అంత దగ్గరగా చూడటం అది ప్రథమం కావడంతో నిఖిల వచ్చిన విషయాన్ని మరచిపోయింది. నిఖిలని గమనిస్తున్న ఆమె స్నేహితురాలు తాము వచ్చిన విషయాన్ని గురించి చెప్పింది. విషయమంతా విన్న జగదీష్ తన డైరీ చూసి తమకు ఖాళీవున్న తేదీని, తాము తీసుకునే డబ్బు గురించి చెప్పాడు. దానికి అంగీకరించిన నిఖిల మొత్తం డబ్బును ఇచ్చివేసి, వారు తమ ఊరికి ఎలా రావాలో వివరంగా చెప్పింది. ఆరోజు తాను స్టేషన్‌కు వచ్చి వారిని రిసీవ్ చేసుకుంటానని తెలిపి జగదీష్ వద్ద సెలవు తీసుకుని వచ్చేసింది.

○○○

నిఖిల వెంటనే తమ ఊరికి ప్రయాణమయ్యింది. కార్యక్రమం కోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. అనుకున్న రోజు రానే వచ్చింది. జగదీష్ బృందం ఊర్లో అడుగు పెట్టింది. అక్కడ చేసిన ఏర్పాట్లను చూసి బృందం ఆశ్చర్యపోయింది. మొత్తానికి ప్రోగ్రాం చాలా బాగా జరగడంతో నిఖిల ఊపిరి పీల్చుకుంది. పచ్చని పంట పొలాలు, నిర్మలమైన పల్లె జనం మనసులు జగదీష్‌ను ఆకట్టుకున్నాయి.

నిఖిల కోరికపై తన బృందాన్ని పంపించి వేసి రెండు రోజులు వారింట్లోనే వున్నాడు. నిఖిల, జగదీష్ ఇద్దరు కలిసి వరంగల్ తిరిగి వచ్చారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య స్నేహం పెరిగి అది ప్రేమగా మారింది. నిఖిల కోరిక నెరవేరడంతో ఆనంద లోకాల్లో విహరించసాగింది. కాస్త సమయం దొరికితే ఇద్దరూ కలిసి సినిమాలకు, షికార్లకు తిరగడం, భద్రకాళి చెరువు గట్టున కూర్చుని కబుర్లు చెప్పుకోవడంతో కాలం గడుపుతున్నారు. నిఖిలలో వచ్చిన మార్పును చూసి ఆమె స్నేహితులు ఆశ్చర్యపోయారు.

రోజులు గడుస్తున్నాయి. జగదీష్ గానం ఒక సినీ సంగీత దర్శకుడిని ఆకట్టుకోవడంతో తన తరువాతి చిత్రంలో జగదీష్‌కు అవకాశం ఇచ్చాడు. ఆ సినిమా హిట్ కావడంతో జగదీష్‌కు క్రేజ్ ఏర్పడి అవకాశాలు పెరగడంతో తన మకాంను మద్రాసుకు మార్చాడు. మొదట్లో వరుసగా ఉత్తరాలు రాసినప్పటికి ఆ తరువాత వాటి సంఖ్య తగ్గిపోవడం నిఖిలని బాధించింది. జగదీష్ ప్రేమలో పడి నిర్లక్ష్యం చేసిన చదువుపై మనసును లగ్నం చేసి తన బాధను మరచిపోదామని

చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఇక అక్కడ ఉండలేక చదువుకు గుడ్‌బై చెప్పి ఇంటికి తిరిగి వచ్చేసింది.

OOO

చెప్పాపెట్టకుండా వచ్చిన నిఖిలని చూసి ఇంట్లో అంతా కంగారు పడ్డారు. ఏమయిందోనని. ఇక చదువలేనని నిఖిల చెప్పడంతో అంతా ఆనందించినా, నిఖిల అన్న మనీష్ మాత్రం చెల్లి ఏదో విషయంతో బాధ పడుతోందని గ్రహించి, దానిని గురించి ప్రశ్నించాడు. చెల్లి సమాధానం చెప్పకుండా తప్పించుకోవడంతో తన అనుమానం నిజమేనని అనుకుంటాడు. చెల్లికి చెప్పకుండా వరంగల్ వచ్చి కాలేజీలో చెల్లెలి స్నేహితురాలు వైదేహిని కలిసి నిఖిల చదువు మధ్యలో ముగించి రావడం గురించి తెలుసుకున్నాడు. నిఖిల, జగదీష్ ప్రేమ వృత్తాంతం గురించి వైదేహి చెబుతుంది. జరిగిన విషయం తెలుసుకున్న మనీష్ జగదీష్‌ను కలుసుకోవడానికి మద్రాసు వెళ్ళాడు. అక్కడ జగదీష్ ఇంట్లో అతి సన్నిహితంగా మెలుగుతున్న ఒక స్త్రీని చూసి జగదీష్ భార్యగా ఊహించుకుని జగదీష్‌ను కలవకుండానే వెనక్కు తిరిగి వస్తాడు. ఇంటికి వచ్చి నిఖిలతో తాను వరంగల్, మద్రాసు వెళ్ళివచ్చినట్లు, జగదీష్‌కు పెళ్ళి అయిపోయిందని చెప్పాడు. నిన్ను గురించి ఆలోచించని వ్యక్తిని గురించి నువ్వు ఆలోచిస్తూ నీ భవిష్యత్తును ఎందుకు నాశనం చేసుకుంటావని మందలించి, జరిగిన విషయాలన్నీ మరచి పోయి, మళ్ళీ చదువుపై మనసును లగ్నం చేయమని సలహా ఇచ్చాడు. అన్న సలహా మేరకు నిఖిల తిరిగి చదువుపై మనసును నిలపాలని నిర్ణయించుకుంది.

OOO

జగదీష్ జ్ఞాపకాలు చుట్టు ముట్టే వరంగల్‌లో చదువలేక ఈసారి మెడిసిన్ కాక ఐ.ఏ.ఎస్.కు ప్రిపేరవ్వాలని నిర్ణయించుకుని అందుకు విశాఖపట్టణంలో కోచింగ్ తీసుకోవడానికి వెళ్ళింది నిఖిల. పట్టుదలతో ఐ.ఏ.ఎస్.లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. కలెక్టర్ హోదాలో మొదటి సారిగా వరంగల్‌లో అడుగిడుతుంది. అంతవరకూ మరచి పోయిన జగదీష్ జ్ఞాపకాలు వరంగల్‌లో ప్రవేశించగానే తిరిగి మనసులో మెదులుతుంటాయి. వాటిని తప్పించుకోవడానికి నానా తంటాలు పడుతున్న సమయంలోనే జగదీష్ సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహించమన్న పుర ప్రముఖుల కోరికను తిరస్కరించలేక అందుకు అంగీకరిస్తుంది. ఈ రోజు కోసం జగదీష్ కంటే నిఖిలయే ఎక్కువగా ఎదురు చూసింది.

OOO

గడియారం గంటల మోతకు ఆలోచనల నుంచి తేరుకుని టైం చూసింది. ఆరు కావోస్తోంది. వెంటనే లేచి తయారయ్యి ప్రోగ్రాం జరిగే పోతన ఆడిటోరియంకు చేరుకుంటుది నిఖిల. నిర్వాహకుల స్వాగతాన్నందుకుని ఆడిటోరియంలో అడుగు పెట్టింది. మరో పావు గంటలో కార్యక్రమం ప్రారంభమైంది. వేదికపై తనతో పాటు ప్రఖ్యాత సినీ కళాకారులు, పురప్రముఖులు జగదీష్‌లు ఆసీనులైనారు. అధ్యక్షోపన్యాసంలో జగదీష్‌కు తనకు వున్న పరిచయాన్ని వివరించి, తనను ప్రేమించి మద్రాసుకు వెళ్ళి సినీ మోజులో తనను మరచిపోయాడని, మరొకరిని వివాహం చేసుకుని సుఖంగా వున్నాడని, తాను మాత్రం జగదీష్‌నే తలచుకుంటూ అవివాహితగా మిగిలిపోయానని, తనను జగదీష్ మోసం చేసినా ఆ విషయాన్ని ఇప్పటి వరకూ ఎవరికీ చెప్పలేదని నిఖిల బాధగా తన ఉపన్యాసాన్ని ముగించింది. నిఖిల ఉపన్యాసం విన్న వేదికపై వున్న సినీ జనాలు జగదీష్ ప్రేమ విషయాన్ని ఆశ్చర్యంతో విన్నారు. సినీ రంగంలోకి వచ్చి పదేళ్ళు అయినా బ్రహ్మచారిగా మిగిలిన జగదీష్‌కు పెళ్ళి అయిందని చెబుతోందేమిటని ఆశ్చర్యపోయినా, తమకు చెప్పకుండా వివాహం చేసుకున్నాడేమోనని అనుకున్నారు.



చివరగా మాట్లాడిన జగదీష్, నిఖిల చెప్పిందంతా నిజమేనని, అయితే తనకు వివాహం అయ్యిందని చెప్పడం భావ్యం కాదని, ఇంత వరకూ తాను వివాహం చేసుకోలేదని, ఆ విషయం వేదికపై వున్న సినీ ప్రముఖులకు తెలుసునని, నిఖిల అంగీకరిస్తే ఈ వేదికపైనే తాను నిఖిలను వివాహం చేసుకుంటానని ప్రకటించాడు.

ఇంత కాలం ఒకరిపై ఒకరికున్న ప్రేమను మనసులోనే దాచుకుని, ఎన్నటికి కలువని రైలు పట్టాల వలే జీవిస్తున్నామని ఇప్పుడు వివాహం చేసుకొని దూరంగా ఉండలేమని కనుక వివాహ బంధంతో ఒక్కటయ్యే బదులు ఎల్లకాలం మంచి మిత్రులుగా మిగిలి పోదామని నిఖిల జవాబివ్వడం జగదీష్‌ను నిరుత్సాహానికి గురి చేసింది.

ఎంత చెప్పినా శాలిని మనసు మారదని తెలుసుకున్న జగదీష్ 'నా జీవితము నీ కంకితమూ' అంటూ నిఖిల వద్ద సెలవు తీసుకుని మద్రాసు రైలెక్కాడు.

## మున్‌మున్‌సేన్ ఏం చేస్తోంది?

నేడు మున్‌మున్‌సేన్ ఏం చేస్తోంది? కూతుళ్ళని 'తార'లు చేసే పనిలో ఉంది. నా కూతుళ్ళు ఎంతో ఎదిగిపోయారు కానీ నాకే ఆ విషయం నమ్మబుద్ధి కావట్లా అంటోంది ఆమె. మరి పన్నెండేళ్ళ క్రితం తొలిసారిగా బికినీ డ్రస్సులో సినిమాల్లో దర్శనం ఇచ్చింది ఈమేనా? అన్నదీ నమ్మబుద్ధి కావడం లేదంటున్నారా? అది అంతేనండీ!

